నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# మహబూబ్‌నగర్
## నారాయణపేట
శుక్రవారం 8 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 8, 2023
MAHABUBNAGAR NARAYANPET
పేజీలు : 8
PAGES

- పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలి
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం

8


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

## ప్రజలకు అందుబాటులో ఉండాలి


గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ లిఫ్ట్, (ఇన్‌సెట్లో) ఎత్తిపోతల కింద సాగవుతున్న వేరుశనగ పంట

సెంటర్ స్ప్రెడ్‌లో..

గోపాల్‌పేట మండలం మున్ననూరుకు చెందిన బాలరాజుకు మూడెక రాలు ఉన్నది. ఇదంతా గుట్టల ప్రాంతంలోనే ఉంటుంది. ఇందులో అష్టకష్టాలు పడి సాగుచేస్తే 20 బస్తాల వరి మాత్రమే పండేది. అయితే, ఎత్తు ప్రాంతాలకు నీరందించేందుకు గత ప్రభుత్వం లిఫ్ట్ లను ఏర్పాటు చేసింది. దీంతో నాలుగేండ్ల నుంచి మరో 4 ఎక రాలు కౌలుకు తీసుకొని ఏటా రూ.8లక్షల దిగుబడి వచ్చేలా వరి, రూ.12లక్షల లాభంతో వేరుశనగ పంటలను పండిస్తు న్నాడు. లిఫ్ట్ ఏర్పాటు చేయకముందు పొట్టకూటి కోసం వల సబాట పట్టిన బాలరాజు నేడు సంబురంగా సాగు చేసుకుం టున్నాడు. ఈ వానకాలం సీజన్‌లో 120 క్వింటాళ్ల ధాన్యం పండించగా.. వాటిని విక్రయిస్తే రూ.2.37 లక్షల డబ్బులు వచ్చాయి.

మున్ననూరుకు చెందిన నరసింహ పొలం చినపోలిగుట్టను అనుస రించి ఉన్నది. ఆయనకున్న పొలానికి తోడు మూడెకరాలు కౌలుకు తీసుకొని మొత్తం ఐదెకరాల్లో వరివేయగా.. 138 క్వింటాళ్ల ధాన్యం పండింది. వాటిని అమ్మగా రూ.3.36 లక్షలు వచ్చాయి. మరో నాలుగెకరాల్లో వేరుశనగ పంట వేశాడు. ఇలా వరుసగా నాలు గేండ్ల నుంచి ఏటా వరి, వేరుశనగ కలుపుకొని దాదాపు ఏడు న్నర లక్షల వరకు ఆదాయం ఆర్జిస్తున్నాడు. రాష్ట్ర ఏర్పాటు కు ముందు వలసబాట పట్టి జీవనం సాగించగా, మినీ లిఫ్ట్‌తో నీళ్లు వచ్చినప్పటి నుంచి ఊర్లోనే జీవిస్తున్నాడు.

..ఇలా వనపర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మినీలిఫ్ట్‌ల కింద రై తులు సంబురంగా వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 77 చిన్నచిన్న ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయించి వాటి కింద తొమ్మిదిన్నరేండ్లలోనే పసిడి పంటలు పండేలా గత ప్రభుత్వం చొరవ తీసుకున్నది. వనపర్తి నియోజకవ ర్గంలో ఏడు మండలాలు ఉండగా.. చాలా ప్రాంతాలకు సాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఎత్తిపోతలల కింద వేలాది ఎకరాల ఆయకట్టు ఉన్నది. రైతులు నీరు కావాలని అడిగిన వెంటనే మినీలిఫ్ట్‌లు ఏర్పాటు చేయించి సాగునీరందేలా చర్యలు తీసుకొని.. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, సీఎస్ఆర్ నిధుల ద్వారా పూర్తి చేయించారు. వీటన్నింటి మూలంగా నేడు వనపర్తి సెగ్మెంట్‌లో ఎటు చూసినా పచ్చని పంటపొలాలే దర్శనమిస్తున్నాయి.

*- వనపర్తి, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)*

# సాగుకు లిఫ్ట్

## ఏడు మండలాలు.. 77 మినీలిఫ్ట్‌లు

- ఐదేండ్లలోనే దూరమైన కరువు
- ఎత్తుప్రాంతాలకు తీరిన సాగునీటి గోస
- వనపర్తి నియోజకవర్గంలో 77 మినీ లిఫ్ట్‌లు..
- రాష్ట్రంలోనే ప్రథమంగా ఏర్పాటు
- రెండు పంటలతో సంబురంగా సాగు
- గత ప్రభుత్వ చొరవపై రైతన్న హర్షం

- వచ్చే నెల 31తో పాలకవర్గం గడువు ముగింపు
- పంచాయతీ ఎన్నికలకు మొదలైన కసరత్తు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం
- రిజర్వేషన్ల వివరాలు సేకరించిన ఈసీ
- 'టీ-పోల్'లో సిబ్బంది వివరాలు
- నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ

వివరాలు 5లో..


నవాబ్‌పేట మండలం తీగలపల్లి గ్రామ ముఖచిత్రం

అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. ఇక స్థానిక సంగ్రామం షురూ కానున్నది. వచ్చే ఏడాది జనవరి 31వ తేదీన సర్పంచుల పదవీ కాలం ముగియనుండడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు కసరత్తు ముమ్మరం చేసింది. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టా ల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను టీపో ల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించింది. ఇప్పటివరకు గ్రామ పంచాయతీల వారీగా అమల్లో ఉన్న రిజర్వేషన్ల వివరాలను జిల్లా పంచాయతీ అధికారుల నుంచి సేక రించింది. ఓటర్ల జాబితాను జీపీ, వార్డుల వారీగా విభ జించి.. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబి తాను ప్రకటించనున్నది. ఈ ప్రక్రియను నెలరోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న 1692 గ్రామపంచా యతీల్లో బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించేందుకు అధికా రులు సన్నాహాలు చేపడుతున్నారు.

*- నాగర్‌కర్నూల్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)*

## ఇక స్థానిక సంగ్రామం



సెంటర్ స్ప్రెడ్‌లో..

## వరినారు.. సస్యరక్షణ చర్యలు

- యాసంగి సాగుకు సిద్ధమవుతున్న రైతన్నలు
- లైసెన్స్‌డ్ దుకాణాల్లో విత్తనాలు కొనాలి
- తెగుళ్ల నుంచి రక్షణకు మెళకువలు పాటించాలి
- అన్నదాతలకు సూచనలిస్తున్న అధికారులు